**Pyneedi Anjaiah**

**1984 – 10th Batch.**







శ్రీ వేణుగోపాలస్వామి ఓరియంటల్ హై స్కూల్ వజ్రోత్సవ సందర్భముగా పూర్వ విద్యార్థిగా నా యొక్క మధుర స్మృతులు మీతో పంచుకొనుటకు చాల గర్వపడుతున్నాను.

ముందుగా ఈ స్కూల్ స్థాపనలో శిరిగిరి పేరయ్య గారికి ధన్యవాదములు. మన పల్లెటూరు విద్యార్థులు చదువుకొనుటకు ఆయన చేసిన కృషివలన ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు.

నేను పైనీడి అంజయ్య, 1984 లో 10 వ తరగతి చదివాను. నేను చదువుకొనే రోజులలో వలేటివారిపాలెం, త్రోవగుంట, గుడిమెళ్ళపాడు, మద్దిరాలపాడు, ఉప్పలపాడు విద్యార్థులు మన స్కూల్ చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థులు చదువుకొన్నాము. మరి ఆ రోజులలో మేము బాగా చదువులో, ఆటలలో బాగా ప్రావీణ్యము సంపాదించాము.

మొదటగా, గురువులు బాచిన నరసింహారావు, వెలిది వెంకటేశ్వర్లు, హిందీ మాస్టర్లు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సోషల్ మాస్టర్ సుబ్బారావు, లెక్కల

మాస్టర్ రామారావు, తెలుగు సారంగపాణి, హెడ్ మాస్టర్ గురవయ్య, సైన్స్ & ఇంగ్లీష్ సూర్య కుమారి, సంస్కృతం లో శ్రీనివాస పిళ్ళై, సుధాకర్ మాస్టరు వీరందరి కృషి వల్ల మేము ఉన్నత శిఖరాలు అధిరోహించినాము. డ్రిల్ల్ మాస్టర్లు ముప్పరాజు సుబ్బారావు, నర్రా గోపాల రావు గారు ఆటలలో బాగా కృషిచేసినారు.

మేము చదువుకొనే రోజులలో, మన స్కూల్ జోన్ లెవెల్ లో కబడ్డీ, బాడ్మింటన్, టెన్నికాయిట్, రన్నింగ్ రేస్, లాంగ్ జంప్ ల లో బాగా పేరు సంపాదించాము.

మేము హిందీ లో ప్రాధమిక, మాధ్యమిక పరీక్షలలో వెంకటేశ్వర్లు మాస్టారు బాగా కృషి చేసారు. దానివలన నేను అర్మిలో బాగా హిందీ మాట్లాడటంలో తోడ్పడింది.

పరిటాల సుబ్బారావు మాస్టారు అసెంబ్లీ జరిపించి ఆ రోజులలో రాజకీయము కూడా మన విద్యార్థులకు నేర్పించినారు. అప్పట్లో నేను క్లాసులో అందరికన్నా పొడవుగా ఉండేవాడిని, అందుకని సూర్య కుమారి మాడం, నన్ను అంజన్నా అని పిలుస్తుండేవారు. ఇప్పటికీ వారు బ్యాంకుకి వచ్చినప్పుడు అంజన్నా అని గుర్తు చేసుకొనుచున్నారు.

నేను ప్రస్తుతం ఇండియన్ ఆర్మీలో పనిచేసి, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, ఒంగోలు లో పనిచేస్తున్నాను.

ఇట్లు
పైనీడి అంజయ్య.